## బీఆర్ఎస్‌లో ముస్లిం మైనార్టీలు చేరికలు

కాచిగూడ,నవంబర్ 23: ఏ రాష్ట్రంలో ప్రవేశపెట్టని సంక్షేమ పథకాలను ముస్లింల అభివృద్ధికి సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టి వారి కుటుంబాల్లో వెలుగులు నింపాడని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణలో అమలుచేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్శితులై బీఆర్ఎస్ నాయకుడు మహ్మద్ ముస్తాఫాఅలీ ఆధ్వర్యంలో గోల్నాక డివిజన్‌లోని అడ్డీఖర్కానా ప్రాంతానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన 240 మంది ముస్లిం మైనార్టీలు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ముడోసారి ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టడం ఖాయమని వెల్లడించారు. ముస్లింల సంక్షేమానికి కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలను వివరించారు. అంబర్‌పేట నియోజకవర్గం మరింతగా అభివృద్ధి చెందాలంటే తనను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.



కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

ఈ కార్యక్రమంలో గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్, అబ్దుల్ కబీర్, తదితరులు పాల్గొన్నారు.






## అన్ని వర్గాల మద్దతు కాలేరు వెంకటేశ్‌కే



చెంచుబస్తీలో ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్‌కు హారతి పడుతున్న మహిళలు



శాంతినగర్‌లో ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్

అంబర్‌పేట, నవంబర్ 23: అంబర్‌పేట నియోజకవర్గంలో గులాబీ గాలి వీస్తోంది. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాలేరు వెంకటేశ్‌కు అడుగడుగునా విశేష ఆదరణ లభిస్తున్నది. బస్తీలు, కాలనీలు, యువజన సంఘాలు, మహిళా సంఘాలు, కుల సంఘాలు అన్నీ ఆయనకు ఒక్కక్కటిగా మద్దతు తెలియజేస్తున్నాయి. తామంతా బీఆర్ఎస్‌కే ఓటు వేస్తామని చెబుతున్నాయి. ఏ బస్తీకి, కాలనీకి వెళ్లిన అక్కడి ప్రజలు ఆయనకు మద్దతు ప్రకటిస్తున్నారు.

**సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి..**



కాలేరు వెంకటేశ్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్న ఎన్నికల కోఆర్డినేటర్ పద్మావతి డీపీ రెడ్డి

కాచిగూడ,నవంబర్ 23: సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలే రెండోసారి అంబర్‌పేట బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తాయని అంబర్‌పేట అసెంబ్లీ ఎన్నికల కోఆర్డినేటర్ పద్మావతి డీపీ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్‌ను గెలిపించాలని కోరుతూ కాచిగూడ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎర్ర బీష్మాదేవ్ ఆధ్వర్యంలో డివిజన్‌లో పలు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు.

**బీఆర్ఎస్‌తోనే పేదల జీవితాల్లో వెలుగులు..**



బీఆర్ఎస్ నేత దూసరి శ్రీనివాస్‌గౌడ్ తో కలసి ఇంటింటి ప్రచారంలో కాలేరువెంకటేశ్

గోల్నాక, నవంబర్ 23: పేదల జీవితాల్లో బీఆర్ఎస్ పార్టీ వెలుగులు నింపిందని, సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు.నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న కాలేరు వెంకటేశ్ గురువారం గోల్నాక డివిజన్ మారుతీనగర్,కమలానగర్ తదితర ప్రాంతాల్లో బీఆర్ఎస్ నేతలు దూసరి శ్రీనివాస్‌గౌడ్, బిల్డర్ ప్రవీణ్ తో పాటు వందలాది గులాబీ శ్రేణులతో కలసి ఆయన ముమ్మర ప్రచారం నిర్వహించారు.



కమలానగర్‌లో బీఆర్ఎస్ సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరువెంకటేశ్